అయిజ : ఎల్కతుర్తి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గోపాల్‌పేట నుంచి బీఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభకు తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు

వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్తున్న భిల్లాఘణపురం బీఆర్ఎస్ శ్రేణులు

జింకలపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజేయుడు,బీఆర్ఎస్ నాయకులు

వడ్డేపల్లి : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సభకు తరలివెళ్తున్న నాయకులు

అమరచింత మండలం నుంచి వరంగల్ బహిరంగసభకు బయలుదేరుతున్న బీఆర్ఎన్ నాయకులు


ఆత్మకూర్ మండలం నుంచి వరంగల్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దమందడి నుంచి రజతోత్సవ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఓరుగల్లుకు తరలిన గులాబీ దండు

- గద్వాల నియోజకవర్గం నుంచి 25 బస్సులు, 200 వాహనాలు
- అలంపూర్ నుంచి 200 వాహనాల్లో తరలివెళ్లిన నాయకులు

గద్వాల, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నడిగడ్డ నుంచి నాయకులతోపాటు కార్యకర్తలు తరలివెళ్లారు. అలంపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గద్వాల నియోజకవర్గం నుంచి నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు ఆధ్వర్యంలో తరళివెళ్లారు. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఎర్రవల్లి మండలం జింకలపల్లి బీఆర్ఎస్ కార్యలయం వద్ద జెండా ఎగురవేసి సభకు తరళి వెళ్లే వాహనాలకు జెండా ఊపారు. గద్వాలలో బీఆర్ఎస్ నాయకుడు హన్మంతు నాయుడు నోబుల్ పాఠశాల వద్ద వాహనాలకు జెండా ఊపారు. పాత బస్ స్టాండ్‌లో జెండా విష్కరణ చేసిన అనంతరం సభకు వెళ్లే ర్యాలీ ప్రారంభించారు. పాత బస్టాండ్ నుంచి కృష్ణవేణిచౌక్,అంబేద్కర్ చౌక్‌మీదుగా భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గద్వాల నుంచి 25 బస్సులు, 200 వాహనాల్లో సభకు హన్మంతూయుడు ఆధ్వర్యంలో తరళివెళ్లారు. అలంపూర్ నుంచి 200 వాహనాల్లో సభకు నాయకులు,కార్యకర్తలు తరళి వెళ్లారు.

బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజేయుడు

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 27 :మండలంలోని జింకలపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజేయుడు బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే , బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి, ఆధ్వర్యంలో బీచుపల్లి ఆంజన్నను దర్శించుకొని భారీ ర్యాలీగా రజతోత్సవ సభకు తరలి వెళ్లారు.

వడ్డేపల్లి మండలం నుంచి..

వడ్డేపల్లి, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో జిల్లెడదిన్నె వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధుసూదన్ ఉన్నారు.

అయిజ మండలం నుంచి..

అయిజ, ఏప్రిల్ 27 : అయిజ మున్సిపాలిటీతోపాటు మండలంలోని 28 పంచాయతీల నుంచి వివిధ రకాల వాహనాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నేతలు వందలాది వాహనాలతో తరలారు. ఆదివారం అయిజ పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి రంగారెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు, మాజీ ఎంపీపీలు సుందర్‌రాజు, ప్రహ్లాదరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దేవన్న, మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య బీఆర్ఎస్ సీనియర్ నేతలు సీఎం సురేశ్, నర్సింహారెడ్డి, హన్మంతరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, మల్లయ్య, వెంకట్రాములు, వేమారెడ్డి, ఉమేశ్ గౌడ్ పాల్గొన్నారు.

గోపాల్ పేట, ఏదుల మండలాల నుంచి..

గోపాల్‌పేట, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గోపాల్‌పేట, ఏదుల మండలం నుంచి బీఆర్. ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్‌రాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

భిల్లాఘణపురం మండలం నుంచి

భిల్లాఘణపురం, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్సులు, ఆటోలు, కార్లు, తుపానులలో తరలి వెళ్లినట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య తెలిపారు. మండలం నుంచి దాదాపు వెయ్యి మందికి పైగా కేసీఆర్ రజతోత్సవ సభకు తరలివెళ్లినట్లు తెలిపారు.

పెద్దమందడి మండలం నుంచి..

పెద్దమందడి, ఏప్రిల్ 27: బీఆర్ఎస రజతోత్సవ సభకు ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుయాదవ్ తెలిపారు.

అమరచింత మండలం నుంచి..

అమర చింత, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆత్మకూర్, అమరచింత మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు 80 వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో ఆత్మకూర్, అమరచింత మున్సిపల్ మాజీ చైర్మన్లు గాయత్రి, మంగమ్మ, మాజీ ఎంపీపీలు శ్రీనివాసులు, వీరేశలింగం, శ్రీధర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులు గౌడ్ బీఆర్ఎస్వీ వనపర్తి జిల్లా కన్వీనర్ రమేశ్, పలువురు మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు ఉన్నారు.

మదనాపురం మండలం నుంచి..

మదనాపురం, ఏప్రిల్ 27 : మదనాపురం మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం వేలాదిగా తరలివెళ్లారు. మదనాపపురంలో గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి సభకు తరలి వెళ్లారు.

పెబ్బేరు మండలం నుంచి..

పెబ్బేరు, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెబ్బేరు మండలం నుంచి ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు దండులా కదిలి వెళ్లారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనకు ఈ సభ చరమగీతం పాడనున్నదని పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, కర్రెస్వామి, వెంకటేశ్, సాయినాథ్ పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలం నుంచి..

వీపనగండ్ల, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా బయలు దేరారు. ఆదివారం తెల్లవారుజామున గ్రామగ్రామాన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గులాబీ జెండా ఆవిష్కరించి డోలు డప్పులతో ర్యాలీ నిర్వహించి వాహనాల్లో బయలు దేరారు.

కొత్తకోట మండలం నుంచి..

కొత్తకోట, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు కొత్తకోట పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ముందుగా పట్టణంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి జై కేసీఆర్, జై జై తెలంగాణ అని నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు బయలుదేరారు. పట్టణంలోని చౌరస్తాలో మండల బీఆర్ఎస్ నాయకులు బాబురెడ్డి బీఆర్ ఎస్ పార్టీ జెండాను ఎగరవేశారు.

గద్వాలలో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతునాయుడు

మల్దకల్ మండలం నుంచి..

మల్దకల్, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆదివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు దండుగా కదిలివెళ్లారు. కార్యక్రమంలో పటేల్ జనార్ధన్‌రెడ్డి, వీరేశ్ గౌడ్, పుణ్య మూర్తి, లింగన్న, వెంకటరాముడు, గట్టన్న, నర్సింహులు, పరుశురాములుతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు.

గట్టు మండలం నుంచి

గట్టు, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా డప్పుల మోతలు మార్మోగిపోయాయి.

పాన్‌గల్ మండలం నుంచి..

పాన్‌గల్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ రజతోత్సవసభకు మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీచంద్రశేఖర్, మాజీ రైతుబంధు సమితి మండల కన్వీనర్ వెంకటయ్య నాయుడు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల నాయకులు, శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

మదనాపురం మండలం నుంచి రజతోత్సవ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పెబ్బేరులో జెండా ఎగుర వేస్తున్న నాయకులు

రజతోత్సవ సభకు బయలు దేరిన వీపనగండ్ల బీఆర్ఎస్ నాయకులు

వరంగల్ సభకు బయలుదేరిన కొత్తకోట పట్టణ బీఆర్ఎస్ నాయకులు

వరంగల్ సభకు బయలుదేరుతున్న కనిమెట్ట గ్రామ బీఆర్ఎస్ నాయకులు

కుర్తిరావుల చెర్వులో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న పటేల్ జనార్ధన్‌రెడ్డి

నేతువానిపల్లి నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

పాన్‌గల్ : కేతేపల్లి నుంచి వరంగల్ సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

అ'పూర్వ' సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుంటున్న పాన్‌గల్‌లోని బాలుర ఉన్నత పాఠశాల 2007-2008 టెన్త్ విద్యార్థులు

పాన్‌గల్, ఏప్రిల్27 : మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2007-2008 విద్యాసంవత్సరంలో టెన్త్ చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. విద్యార్థులు ముందుగా ఒకరి నొకరు పరిచయం చేసుకొని యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మానవపాడు,ఏప్రిల్ 27 : వాహనాన్ని వేగంగా నడుపుతూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందినట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం శనివారం రాత్రి నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం మైలవరం గ్రామానికి చెందిన శ్రీకృష్ణ కర్నూల్ నుంచి సొంత గ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. వేగంగా వస్తున్న శ్రీకృష్ణ 44వ నెంబరు జాతీయ రహదారిపై మానవపాడు స్టేజి వద్ద గద్వాల జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో విధులు ముగించుకుని రోడ్డు దాటుతున్న ఏఎస్సై సమద్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో శ్రీకృష్ణ తలకు బలమైన గాయాలు కాగా సమ్మద్‌కు గాయాలయ్యాయి.అంబులెన్స్‌లో శ్రీకృష్ణను కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గాయపడిన సమ్మద్ హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు.శ్రీకృష్ణ తమ్ముడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ బస్, బైక్ ఢీ : వ్యక్తి మృతి

గోపాల్‌పేట, ఏప్రిల్ 27 : ఆర్టీసి బస్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని తాడిపర్తి గ్రామ సమీపంలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేరకు.. వనపర్తి పట్టణం హరి జవాడకు చెందిన బండారు శేఖర్ (25) ఆదివారం తన బైక్‌పై బుద్ధారం వెళ్లి తిరుగు ప్రయాణంలో వనపర్తి వస్తుండగా, గోపాల్‌పేట – తాడిపర్తి మధ్య మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసి బస్ బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న శేఖర్ కిందపడి, తీవ్రగా గాయపడి, అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు మృతుడి భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసున మోటు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు మగ పిల్లలు, కూతురు ఉంది.

పాత్రికేయుల సంక్షేమమే ఎజెండా

గోపాల్‌పేట, ఏప్రిల్ 27 : పాత్రికేయుల సంక్షేమమే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ పాలకవర్గం ఎజెండాగా ఉండాలని సీనియర్ జర్నలిస్టు రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వనపర్తి జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ పత్రికల స్టాఫర్స్, మండల రిపోర్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, ఏప్రిల్ 27: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇద్దరు అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్వోసీలను ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు అందజేశారు. గద్వాల మండలంలోని గోన్‌పాడ్ గ్రామానికి చెందిన రాధికకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షలు, అదే గ్రామానికి చెందిన ఆంజనేయులుకు రరూ.2.50లక్షల ఎల్వోసీని ఎమ్మెల్యే అందజేశారు. గట్టు మండలం చాగదోణ గ్రామానికి చెందిన సుధకు మంజూరైన రూ.2.50లక్షల ఎల్వోసీని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, మజీద్, బాబర్, రిజ్వాన్, చంద్రశేఖర్, ధర్మనాయుడు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు టీకాల పంపిణీ

జిల్లా కేంద్రంలోని ఉర్దూభవన్, షాదీఖానలో గద్వాల నుంచి హజ్‌యాత్రకు వెళ్తున్న యాత్రికులకు ప్రభుత్వం తరపున టీకాలను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి,ఆయన సతీమణి బండ్ల జ్యోతి వేశారు.హజ్ యాత్రకు మొత్తం 37మంది వెళ్తున్నట్లు చెప్పారు. యాత్రకు వెళ్తున్న వారికి టీకాలు వేసి శాలువాలతో ఘనంగా ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బండారి భాస్కర్, సత్యారెడ్డి, మురళి, మోబిన్, రహెమాన్, నజీర్ అహ్మద్, పాషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే

మోస్తరు వర్షం

మానవపాడు,ఏప్రిల్ 27 : మండల కేంద్రంతో ఆయా గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఆదివారం సాయంత్రం 4నుంచి 5గంటల వరకు గంటపాటు భారీ ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉరుములు రావడంతో ప్రజలు ఇండ్లల్లోని బయటకు రాలేదు. మానవపాడులో గ్రామ చావిడి వద్ద ఉన్న ఎల్‌టీ లైన్ విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది.

పిడుగుపాటుకు ఆవు, కాడెద్దులు మృతి

ధరూరు, ఏప్రిల్ 27 : మండలంలో ఆదివారం ఉరుములు,మెరుపులతో కూడిన కురిసిన గాలి వానకు రెండు కాడెద్దులు, ఆవు మృతిచెందింది. మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన పాలెం నర్సింహులు తన కాడెద్దులను పొలం వద్ద ఉంచగా పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. అలాగే భీంపురం గ్రామానికి చెందిన బోగోని బాయి ఆంజనేయులుకు చెందిన ఆవు పిడుగుపాటుకు మృతి చెందింది.

మసీదు కమాన్ ధ్వంసం

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 27 : మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. దువాస్‌పల్లి గ్రామంలో పిడుగు పడటంతో మజీద్‌కమాన్ ధ్వంసమైంది. ఈ సమయంలో మసీద్ వద్ద ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కొన్నిరోజుల కిందట కూడా దువాస్‌పల్లి గ్రామంలో ఒక ఇంట్లోని తాటిచెట్టుపై పిడుగు పడిందని గ్రామస్తులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మల్దకల్, ఏప్రిల్ 27 : మండలంలోని పెద్దపల్లి-పావనంపల్లి గ్రామాల శివారులో ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై నందికర్ తెలిపారు. ఆయన కథనం మేరకు ఈ రెండు గ్రామాల శివారు లో కోళ్ల ఫాం ఉందని దీనికి దగ్గరల్లోనే మృతదేహం ఉందన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. వెంటనే అక్కడి చేరుకొని మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ దవాఖానకు పోస్టుమార్టం నిమిత్తం తరలించామన్నారు. అతని వయస్సు 38ఏండ్లు ఉంటుందన్నారు. మృతదేహాన్ని గుర్తించిన వారు ఎవరైనా ఉంటే 8712670295 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

పెద్దపల్లి శివారులో గుర్తు తెలియని మృత దేహం

వెండికవచం అపహరణ

ఇటిక్యాల, ఏప్రిల్ 27 : మండలంలోని సాతర్ల గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి వెండికవచం అపహరణకు గురైంది. గ్రామస్థుల కథనం మేరకు వేణుగోపాలస్వామికి స్వామివారి భక్తుడు గ్రామ మాజీ సర్పంచ్ జయచంద్రారెడ్డి 3.5కేజీల గ్రాముల వెండి కవచాన్ని సమర్పించారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడి తాళం పగుల గొట్టి వెండి కవచాన్ని ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామని జయచంద్రారెడ్డి తెలిపారు. కేసునమోదు చేసుకున్న పోలీసులు ఆదివారం గ్రామంలో విచారణ చేపట్టారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కృష్ణ, నాగేశ్వర్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 27 : ఎస్‌డబ్ల్యూఎఫ్ వనపర్తి ఆర్టీసీ డిపో అధ్యక్ష, కార్యదర్శులుగా కృష్ణ, నాగేశ్వర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘం ఎస్‌డబ్ల్యూఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పుట్ట ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా నర్సింహ, సహాయ కార్యదర్శిగా వెంకట్, కోశాధికారిగా కుర్మయ్య, ప్రచార కార్యదర్శిగా గోవర్ధన్, మహిళా కన్వీనర్‌గా జానకీ, కమిటీ సభ్యులుగా రాములు,శాంతయ్యలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ముఖ్య అతిథిగా ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం కార్మికుల హక్కులను హరించి వేస్తుందని, సంఘాల ఏర్పాటును వ్యతిరేకిస్తుందన్నారు. కార్యక్రమంలో స్వామి, రాములు, ఖయ్యూం, క్రాంతికుమార్ ఉన్నారు.

కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

కొత్తకోట, ఏప్రిల్ 27: కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూలదూకుడూ అమలు చేస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. ఆదివారం కొత్తకోట పట్టణంలో అంబా భవాని బిల్డింగ్ అదార్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో బొబ్బిలి నిక్సన్ మాట్లాడారు. మే 20న జరిగే దేశవ్యాప్త స్వారత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, తెలంగాణ శ్రీను, అస్కని శ్రీనివాసులు, ఆంజనేయులు, వెంకటేశ్, ఆశన్న, పెద్ద వెంకటయ్య, చిన్న రాములు, జనార్ధన్, కురుమూర్తి, నరేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాటు అమ్మబడును

★ మహబూబ్‌నగర్ పట్టణంలో (శ్రీనివాస కాలనీలో) 1461 గజాల ప్లాటు అమ్మకానికి కలదు. తూర్పు:30 ఫీట్ల రోడ్డు, పడమర: 40 ఫీట్ల రోడ్డు అనుకూలమైన వాతావరణంలో ఉన్నది. ఆసక్తి కలవారు సం॥ప్రు॥ 9700018107.

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748